ప్రజాశక్తి
ఆదివారం 18 జూన్ 2023
I
అల్లూరి సీతారామరాజు



కాఫీ రైతులకు బోనస్

ప్రజాశక్తి-పాడేరు: చింతపల్లి ఎకో వెల్తింగ్ యూనిట్కు కాఫీ పళ్లను సరఫరా చేసిన కాఫీ రైతులకు కమ్మని తీపి కబురు ఐటిడిఏ అందించింది. ఏజెన్సీలోని కాఫీ రైతులకు మంచి గిట్టుబాటు ధర అందించడానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేసిన కృషి ఫలించింది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 135.25 మెట్రిక్ టన్నుల పార్చ్మెంట్ కాఫీకి బహిరంగ వేలం నిర్వహించగా కాఫీ రైతులకు మంచి లాభాలు వస్తున్నాయి. చింతపల్లి మాక్స్ సొసైటీకి కాఫీ పళ్లను సరఫరా చేసిన కాఫీ రైతులకు రూ.52.97 లక్షలు బోనస్గా అందిస్తున్నామని ఐటిడిఏ పిఒ వి.అభిషేక్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేసారు. పార్చ్మెంట్ కాఫీని బహిరంగ వేలంలో విక్రయించగా వచ్చిన లాభాలను గిరిజన రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. బోనస్ను పారదర్శకంగా గిరిజన రైతులకు పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. చింతపల్లి మాక్స్ సంస్థకు 11 మండలాల నుండి 38 పంచాయతీలకు చెందిన 4747 మంది కాఫీ రైతులు 662,123 మెట్రిక్ టన్నుల కాఫీ పళ్లను సరఫరా చేశారని వెల్లడించారు. ముందుగా కిలోకు రూ.38 చెల్లించామన్నారు. ఇప్పుడు కిలోకు అదనంగా ఎనిమిది రూపాయలు చెల్లిస్తున్నామన్నారు. ఏజెన్సీలో కాఫీ విస్తరణకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.

విద్యతోనే సమాజం అభివృద్ధి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ - ఆణి ముత్యాలకు ఘన సత్కారం



విద్యార్థులతో కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-పాడేరు: విద్యతోనే సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కాఫీ హౌస్ లో పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా 2023 సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యతోనే గిరిజన ప్రాంత రూపు రేఖలు మారతాయన్నారు. వ్యవస్థలో మార్పుకు విద్య దోహద పడుతుందని అన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తే తల్లిదండ్రులకు గౌరవం.. పెరుగుతుందని చెప్పారు. విద్యార్థులకు బయట ప్రపంచంపై అవగాహన ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాల్లో స్థిరపడాలని సూచించారు.

అరకు పార్లమెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి మాట్లాడుతూ... విద్యార్థుల ఉన్నత ప్రతిభను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. నాడు నేడులో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. గిరిపుత్రులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఐఎఎస్, ఐపిఎస్ అధికారులుగా ఎదగాలన్నారు. చదువుకునే సమయంలో ఉత్తమ క్రీడా కారిణిగా తనకు మూడు వందల చెక్కు నెల నెలా వచ్చేదన్నారు.

ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యా మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తోందన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మన బడి నాడు నేడులో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు, నాణ్యతా ప్రమాణాలు మెరుగు పడ్డాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలంలో రెండు జూనియర్ కళాశాలలు నెలకొల్పడానికి చర్యలు చేపట్టిందన్నారు. ఆంగ్ల భాషా విద్య విధానాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

అరకు శాసన సభ్యులు శెట్టి పాల్గుణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను జగనన్న ఆణిముత్యాల పేరిట సత్కరించడం గొప్ప విషయం అన్నారు. వసతి దీవెన, విద్యా దీవెన సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ మాట్లాడుతూ, పట్టుదలతోనే పేదరిక నిర్మూలన జరుగుతుందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తామని చెప్పారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. ట్రైకార్ చైర్మన్ శతక బుల్లి బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు దేశానికి ఆదర్శ మన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, ఉన్నాడ్ డి ఇ ఓ అప్పారావు, సహాయ గిరిజన సంక్షేమాధికారి ఎల్.రజని, జెడ్పీటిసి బొంజుబాబు, పాడేరు సర్పంచ్ కె.ఉషారాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

ప్రజాశక్తి-పాడేరు: 2022-23 విద్యా సంవత్సరంలో జిల్లా స్థాయిలో వివిధ యాజమాన్యాల పాఠశాలలు . చదువుకుని పదవ తరగతి, ఇంటర్మీడియట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగనన్న ఆణి ముత్యాల పేరిట ఘనంగా అవార్డులు, నగదు పురస్కారాలు అందించి శనివారం స్థానిక కాఫీ ఘనంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పార్లమెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి, శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణ, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లి బాబు, పాడేరు సర్పంచ్ కె. ఉషారాణి చేతుల మీదుగా సత్కరించారు. 5 మంది విద్యార్థులకు ప్రథమ బహుమతి కింద ఒక్కొక్కరికి రూ.50 వేలు, నలుగురు విద్యార్థులకు ద్వితీయ బహుమతి కింద ఒక్కరికి రూ.40 వేలు చొప్పున, ద్వితీయ బహుమతి కింద ఒక్కరి రూ.30 వేల చొప్పున నలుగురికి నగదు. బహుమతిని ప్రతిభా పత్రాలు, మెడల్స్తో సత్కరించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఒక్కరికి రూ.50 వేల చొప్పున 12 మంది విద్యార్థులను అందించి సత్కరించారు. 10వ తరగతిలో ఉత్తమ అవార్డులు పలువురు విద్యార్థులు పొందారు.

పోలవరం ఉద్యమకారుడు
కందుల శ్రీనుకు ఘననివాళి



కందుల శ్రీనుకు నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి -ఎటపాక : పోలవరం నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాటమే కందుల శ్రీనుకు ఇచ్చే నివాళులని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు అన్నారు. శనివారం తోటపల్లిలో పోలవరం ఉద్యమకారుడు, రైతు సంఘం నాయకులు కందుల శ్రీను ద్వితీయవర్థంతి సభ పులుసు బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. కందుల శ్రీను చిత్రపటానికి మర్లపాటి నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ పోలవరం నిర్మాణానికి వ్యతిరేకంగా సిపిఎం చేపట్టిన ఉద్యమంలో కందుల శ్రీను క్రియాశీలకంగా పని చేశారన్నారు. భద్రాచలంలో 2007లో జరిగిన నిరసనలో పాల్గొని లాఠీ దెబ్బలు తిని, అదే కేసులో 17రోజుల పాటు జైలు జీవితం గడిపారన్నారు. పోలవరం నిర్మాణంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, నిర్మాణం వద్దని ప్రారంభం నుండే సిపిఎం హెచ్చరిస్తూవస్తోందని, అయినా ప్రభుత్వాలు పెడ చెవిన పెట్టాయన్నారు. 17ఏళ్ల తర్వాత సిపిఎం చెప్పిన మాటే నిజమని గతేడాది వరదలతో నిరూపితమైందని, అయినా నేటి ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదని, పోలవరం నిర్వాసితులను పట్టించు కోవడం లేదన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం, దానికి సంబంధించిన అవినీతి ఆరోపణలపైన ధ్యాస తప్ప, నిర్వాసితులకు పునరావాసం, ప్యాకేజీ విషయాన్ని అధికార, విపక్షాలతోపాటు అధికారులు పట్టించుకోకపోవడంశోచనీయమన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఐవి, ఇరప అజయ్, ఆకిశెట్టి రాము, పద్మ, సోయం వీరయ్య, హుసేన్, ఇరప సత్యం, లింగాల వెంకన్న, అపకా సమ్మక్క, నక్కా సూరిబాబు, పూసం బాబు, సరవయ్య, పసుపులేటి ప్రవీణ్, నూతలపాటి సుధాకర్, మర్లపాటి రాజు, పునుగుపాటి అప్పారావు, మర్లపాటి సాయిబాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై జగనన్న కిట్ల భారం

పాఠశాలలకు తరలించేందుకు తీవ్ర అవస్థలు

ప్రజాశక్తి -అనంతగిరి: విద్యా సంవత్సరంలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న కిట్లు పాఠ్య పుస్తకాలు పంపిణిలో ఉపాధ్యాయులకు పని భారం పడింది. మండలంలోని 24 పంచాయతీ పరిధిలో 175 ప్రాథమిక పాఠశాలలు, 12 ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ, గురుకులం జూనియర్ కళాశాలు 15 ఉన్నాయి. పాఠశాలలు పున:ప్రారంభం నుండి ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మండల కేంద్రంలో ఉన్న బాలికల పాఠశాల 1లో ఉన్న జగనన్న కిట్లలో భాగంగా బ్యాగులు, బూట్లు, షర్ట్ పీసులు తీసుకుంటున్నారు. ఆ తర్వాత చిలుకలగెడ్డ స్కూల్ కాంప్లెక్స్ నుండి 3 తరగతి నుండి 10వ తరగతికు సంబంధించిన పాఠ్య పుస్తకాలు తీసుకుంటున్నారు. జీనబాడు, పెదకొట, పినకొట పంచాయతీ గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు మండల కేంద్రంకు వెళ్లి తీసుకోవాలంటే దేవరాపల్లి మీదుగా విజయనగరం జిల్లా ఎస్.కోట నుండి మండలకేంద్రం చేరాలంటే రానుపోను 180 కిల్లో మీటర్లు దూరం ఉంటుంది. ఇటు రోంపలి, పైనంపాడు పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు వెళ్లాలంటే రానుపోను 100 కిల్లో మీటర్లు దూరం ఉంటుంది. ఈ విధంగా టీచర్లు పలు ఇబ్బందులు పడుతున్నారు. మండల విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు కిటు,. పాఠ్య పుస్తకాలు. తమ తమ పాఠశాలలకు తరలించే పనిలో మారుమూల పాఠశాలల ఉపాధ్యాయులు పడ్డారు. జగనన్న కిట్టులో భాగంగా ఒకరోజు. పుస్తకాలు, మరొక రోజు బూట్లను సరఫరా చేస్తుండటంతో ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చే వస్తువులు కూడా మండల కేంద్రంలో అందుబాటులో ఉంచి ఇవ్వలేదన్నారు. కొన్ని వస్తువులు వస్తువులు అనంతగిరి, మరికొన్ని చిలగలగెడ్డలో తీసు కోవాలని తిప్పుతున్నారని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాఠశాల గ్రాంటు గత రెండు సంవత్సరాల నుండి మంజూరు చేయలేదని, తమ చేతి డబ్బులతోనే పాఠశాల నిర్వహణ చేపడుతున్నామని ఉపాధ్యాయులు వాపోయారు. జగనన్న కిట్లు, పాఠ్యపుస్తకాల సరఫరాలో ప్రభుత్వం ఎటువంటి అనుమతులు జారీ చేయలేదని, అందుకే సంబంధించిన పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలలకు మండల కేంద్రం నుండి తెస్తున్నారని ఎంఇఒ. ఎల్ బి.వెంకటరావు పేర్కొన్నారు.



అనంతగిరిలో ఉన్న జగనన్న కిట్లు

కానిస్టేబుల్కు నగదు పురస్కారం



కానిస్టేబుల్ రాంబాబుకు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పి

ప్రజాశక్తి - అడ్డతీగల : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల పోలీస్స్టేషన్లో కానిస్టేబుల్గా పనిచేస్తున్న కోటి రాంబాబు విధి నిర్వహణలో కనబరిచిన ప్రతిభను గుర్తించి పాడేరు ఎస్పి నగదు రివార్డుతోపాటు ప్రశంసా పత్రం అందజేశారు. అడ్డతీగల సిఐ వై రాంబాబు, ఎస్ఐ అప్పలరాజు ఆధ్వర్యంలో వారి సూచనలకు అనుగుణంగా అడ్డతీగల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మిస్సింగ్, ఇతర కేసుల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించినందుకు ప్రశంసాపత్రంతోపాటు నగదు రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ రాంబాబు మాట్లాడుతూ విధి నిర్వహణలో తనను అనునిత్యం ప్రోత్సహించిన సిఐ రాంబాబు, ఎస్ఐ అప్పలరాజు, తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న ఆదివాసీ గిరిజన సంఘం నేతలు

జిఒ 3ని పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో గిరిజన సంఘం కార్యాలయం వద్ద ఆ సంఘం మండల కార్యదర్శి కొర్ర నర్సయ్య విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, జీవో 3 పునరుద్ధరణ చేసి, నూటికి నూరు శాతం రిజర్వేషన్లు గిరిజనులకు వర్తించేలా చట్టం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూరు శాతం రిజర్వేషన్ల పై గిరిజన ఎంఎల్ఏలు అసెంబ్లీలో ప్రతిపాదన చేయాలని కోరారు.పాడేరు ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో సుమారు 400 మంది గిరిజనేతర రెగ్యులర్ ఉపాధ్యాయులను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం గిరిజన హక్కులను, చట్టాలను కాలరాస్తుందన్నారు.గిరిజనుల హక్కుల, చట్టాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. మైదాన ప్రాంతం నుండి బదిలీ చేయడంతో గిరిజన నిరుద్యో గులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులను కాలరాయడం సరికాదన్నారు.ఈ సమావేశంలో గిరిజన మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను, జిల్లా నాయకులు కె త్రినాధ్, మండల నాయకులు నారాయణ, జీనబంద్, జర్రెల ఉప సర్పంచ్ వి.గణపతి, కామేశ్వరరావు పాల్గొన్నారు.

సూక్ష్మ సేద్యంతో నీటి ఎద్దడిని అధిగమించండి

- మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్ కుమార్రావు

ప్రజాశక్తి -పాడేరు: జిల్లాలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నందున తక్కువ నీటిని వినియోగించి ఎక్కువ దిగుబడులు సాధించేందుకు సూక్ష్మ సేద్యం ఉపయోగించుకోవాలని మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.రమేష్ కుమార్రావు శనివారం ఒక ప్రకటనలో రైతులకు విజ్ఞప్తి చేసారు. వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగు చేయడంలో సాంకేతిక పరిజ్ఞానముతో కూడిన నాణ్యమైన సూక్ష్మ సేద్య పరికరాలను ప్రభుత్వం రాయితీతో అందించి రైతులకు బాసటగా నిలుస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సూక్ష్మ సేద్య పరికరాలకై రైతుల పేర్లు నమోదు చేసుకోవడమే కాకుండా, ఆన్ లైన్ విధానంలో వ్యవసాయ పరికరాలు, రాయితీ, రైతు వాటా, ఋణం తదితర వివరాలు తెలియజేసే విధంగా కార్యాచరణ మొదలుపెట్టడం జరిగిందన్నారు. జిల్లాలో సూక్ష్మ సేద్యంను అత్యంత ఆవశ్యకమైనదిగా గుర్తించి ఈ ఏడాది 1000 హెక్టార్లలో బిందు, తుంపర్ల సేద్యాన్ని ప్రోత్సహించాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. అర్హులైన రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ, బయోమెట్రిక్ విధానము ద్వారా నామోదు ప్రక్రియ ఇప్పిటికే ప్రారంబించామన్నారు. మైక్రో ఇరిగేషన్ కంపెనీలు ప్రభుత్వ రాయితితో పరికరాలు అందించేందుకు సిద్దంగా ఉన్నాయని పిడి వివరించారు. గత ఏడాది సూక్ష్మ సేద్యం ద్వారా 200 హెక్టార్లు సాగు చేయాలని నిర్దేశించినప్పటికీ, 259 హెక్టార్లలో సాగు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది 1000 హెక్టార్లు లక్ష్యం కాగా ఇప్పటికే 658 మంది రైతులు 800 హెక్టార్లలో సూక్ష్మ సేద్యం చేయడానికి పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఆసక్తి గల రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

పోలవరం నిర్వాసితుల పోరుకేక మహా పాదయాత్రను
విజయవంతం చేయండి

సిపిఎం ఆధ్వర్యాన పలుచోట్ల సదస్సులు, వాల్పోస్టర్ల ఆవిష్కరణ... ఎటపాకలో భారీ బైక్ ర్యాలీ

ప్రజాశక్తి- చింతూరు : పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 20 నుండి వచ్చేనెల 4 వరకు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే పోలవరం నిర్వాసితుల పోరుకేక మహా పాదయాత్ర విజయవంతం చేయాలని సిపిఎం నేతలు కోరారు. శనివారం శ్యామల వెంకటరెడ్డి భవనంలో పోరుకేక పాదయాత్ర వాల్పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు సురేష్. శ్రీనివాస్, వెంకట్, సీతారామయ్య మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో నెల్లిపాక నుంచి విజయవాడ వరకు 15 రోజులు 400 కిలోమీటర్లు పాదయాత్ర జరుగుతుందన్నారు. . పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పునరావాసం, పరిహారం చెల్లించాలని, గోదావరి వరదల నుండి రక్షించడానికి ప్రభుత్వాలు ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని, గత ఏడాది వరదల్లో నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై పోలవరం ప్రాజెక్టును రెండు దశలకు విభజించి మొదటి దశ 41.5 మీటర్ల దగ్గర 20 గ్రామాలు మాత్రం మునిగిపోతాయని నిర్ధారించారు. 20వేల మందిని నిర్వాసితులుగా తేల్చేశారని,కానీ నిజానికి గత వరదలో 40 మీటర్లకు కూడా చేరకముందే 193 గ్రామాలు మునిగిపోయాయన్నారు.. ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే మరో 36 గ్రాములను ముంపు జాబితాలో చేర్చారన్నారు. తప్పుడు లెక్కలు పక్కన పెట్టి 1986, 2022 వరదల ఆధారంగా పునరావాస చర్యలు చేపట్టాలని, గ్రాములు ఖాళీ చేయించిన నాటికి 18ఏళ్లు నిండిన వారందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు నిర్వాసితులందరికీ రూ. పది లక్షల 50 వేల పరిహారం ఇవ్వాలని కోరారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నాయమని మండిపడ్డారు. మండల కమిటీ సభ్యులు పోడియం లక్ష్మణ్ పోలవరం నిర్వాసితులు రజినికుమార్, వరుణ్. ముత్తయ్య. చరణ్ పాల్గొన్నారు.



చింతూరులో వాల్పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు



ఎటపాకలో సిపిఎం బైక్ ర్యాలీ

సిపిఎం ఆధ్వర్యాన బైక్ ర్యాలీ

ఎటపాక : పోలవరం నిర్వాసితుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా, పోలవరం నిర్వాసితులకు, వరద బాధితులకు న్యాయం చేయాలంటూ ఈనెల 20న నెల్లిపాక నుంచి ప్రారంభమయ్యే పోరుకేక మహాపాదయాత్ర ను జయప్రదం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తోటపల్లి నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ వెల్లిపాక మీదుగా గుండాల కాలనీ వరకు జరిగింది. ఈ బైక్ర్యాలీలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత వరదలను దష్టిలో పెట్టుకొని, రాబోయే కాలంలో పోలవరం నిర్వాసితులకు, వరద బాధితులకు న్యాయం చేయాలని చేస్తున్న పాదయాత్రలో ముంపు గ్రామాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బైక్ ర్యాలీ ముగింపు అనంతరం జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ తప్పుడు లెక్కలతో నిర్వాసితులకు పరిహారం, పునరావాసం లేకుండా చేయాలని చూస్తోందని మండిపడ్డారు. కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా గత ఏడాది ముంపునకు గురైన వారందరికీ పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో 15 రోజులపాటు చేపట్టే మహా పాదయాత్ర ప్రజలంతా సంఘీభావం తెలిపి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇరప అజయ్, ఆకిశెట్టి రాము, పులుసు బాలకష్ణ , ఇరప సత్యం, లింగాల వెంకన్న, అపకా సమ్మక్క, నక్కా సూరిబాబు, పూసం బాబు, సరవయ్య, పసుపులేటి ప్రవీణ్, నూతలపాటి సుధాకర్, తోట శ్రీను, మర్లపాటి రాజు, పునుగుపాటి అప్పారావు, మర్లపాటి సాయిబాబు, పాల్గొన్నారు

విఆర్ పురం : పోలవరం నిర్వాసితులు, ముంపు బాధితులకు న్యాయం జరిగే వరకు సిపిఎం అండగా ఉండి పోరాడుతుందని ఎపి ఆదివాసీగిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సర్పంచ్ పులి సంతోష్కుమార్ అన్నారు. శనివారం మండలంలోని సున్నవారిగూడెంలో సిపిఎం శాఖ కార్యదర్శి అచ్యుత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, పోలవరం నిర్వాసితులు, గిరిజన హక్కులపై సిపిఎం మాత్రమే చిత్తశుద్ధితో పోరాడుతోందన్నారు. సమావేశంలో పార్టీ కార్యదర్శి సోయం చిన్నబాబు,మాజీ ఎంపీపీ సున్నం నాగమ్మ ,మాజీ ఎంపీటీసీ పార్వతీ ,పంకుసత్తిబాబు, సున్నం నాగయ్య, భద్రయ్య, ఈర్ల నాగేశ్వరావు పాల్గొన్నారు...

విఆర్ పురం: పోలవరం పోరుకేక మహా పాదయాత్ర జయప్రదం చేయాలని కోరుతూ సంబంధిత వాల్పోస్టర్లను మండలంలోని రేఖపల్లి సిపిఎం కార్యాలయం వద్ద పార్టీ జిల్లా సభ్యులు పూనం. సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పంకు సత్తిబాబు పులి సంతోష్కుమార్, సోడి మల్లయ్య, తాతబాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విఆర్పురంలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

ఆణిముత్యాలుకు అభినందన



రాజ్కుమార్ను అభినందిస్తున్న కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి- అడ్డతీగల : పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన స్థానిక గురుకుల పాఠశాలలో చదివిన జగ్గు రాజకుమార్ను శనివారం పాడేరులో జగనన్న ఆణిముత్యాలు జిల్లాస్థాయి సన్మాన కార్యక్రమంలో ఎంపీ గొడ్డేటి మాధవి, ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మి, పాల్గుణ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఎ పిఒ అభిషేక్ అభినందించారు. రూ. 50 వేల చెక్కు, గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రం అందించారు.



చరణ్తేజ్ను అభినందిస్తున్న అధికారులు, నేతలు

రాజవొమ్మంగి: ఇటీవల జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలో మంచి మార్కులు సాధించి జిల్లా స్థాయిలో మూడవ స్థానంలో నిలిచిన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చరణ్ తేజ్ను అభినందించారు. శనివారం పాడేరులో జగనన్న ఆణిముత్యాలు జిల్లాస్థాయి సన్మాన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రశంసా పత్రం, నగదు ప్రోత్సాహం అందించి, అభినందించారు. చరణ్ తేజ్కు ఎంపీ గొడ్డేటి మాధవి,ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పాల్గుణ, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తదితరులు రూ. 15వేల చెక్కు, ప్రశంసాపత్రం అందించారు.

గుండెపోటుతో అటవీ ఉద్యోగి మృతి



కవి రాజు (ఫైల్ఫోటో)

ప్రజాశక్తి-విఆర్ పురం : గుండెపోటుతో విఆర్ పురానికి చెందిన అటవీశాఖ అధికారి డివైఆర్ఒ కవి రాజు (45) శనివారం మతి చెందాడు. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం కవిరాజుకు శుక్రవారం హఠాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబీకులు రాజమండ్రి ఓ ప్రైవేటు ఆసుపత్రికి వైద్య కోసం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ, శనివారం ఆరోగ్య పరిస్థితి విషమించి ఉదయం 10 గంటలకు మృతి చెందాడు. మృతునికి అక్కడ కృష్ణకుమారి, అన్నావదినలు ఉన్నారు.కవిరాజు మృతిపై సహచర అటవీ ఉద్యోగులు, స్నేహితులు, పూర్వ పాఠశాల మిత్రులు, మండలానికి చెందిన పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు. శ్రద్ధాంజలి ఘటించారు.

సెల్ సిగ్నల్స్‌కు అంతరాయం

ప్రజాశక్తి-అరకులోయ రూరల్ :అరకులోయ మండల కేంద్రంలోని రెండు రోజులు నుండి బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పని లేక పోవడంతో గిరిజనులకు ఇబ్బందులు తప్పడం లేదు. బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో, మీసేవ కేంద్రాల్లో సిగ్నల్స్ లేక ఇంటర్నెట్ పని చేయకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు ప్రజలు గురి అవుతున్నారు. ఆధార్ కార్డు లింక్, వివిధ ప్రభుత్వ పథకాల నిమిత్తం ధరఖాస్తు చేసుకునేందుకు సచివాలయంలో సిగ్నల్ లేక లబ్ధిదారులు పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో సిగ్నల్ సేవలు లేక పోవడంతో పనులను చేసుకోలేక పోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పునరుద్ధరణ చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

ఎపి లా సెట్‌లో గిరిజన విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -మధురవాడ : ఏపీ లాసెట్ ఫలితాల్లో మారికవసలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల శిక్షణా సంస్థలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచినట్లు ఆ శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ శివప్రసాద్ తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులలో ఏపీ లాసెట్ 2023 ప్రవేశ పరీక్షకు 18 మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. ఈ ఫలితాల్లో జి.సందీప్ 1006 (జనరల్ కేటగిరీ) ర్యాంకును కైవసం చేసుకున్నాడు. ఎస్.మల్లేష్ 1017, బి.సాయిబాబు 1111, వి.బొంజుబాబు 1195వ ర్యాంకును కైవసం చేసుకున్నారు. 10 మంది విద్యార్థులు 1500 లోపు ర్యాంకులను సాధించగా, మొత్తం 18 మంది హాజరై అందరూ అర్హత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాడేరు ఐటిడిఎ పిఒ వి.అభిషేక్ అభినందనలు తెలిపారు.


పెదగదిలిలో ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

'టిడిపి మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

ప్రజాశక్తి -భీమునిపట్నం, ఆరిలోవ : మహానాడులో విడుదల చేసిన టిడిపి తొలి మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు డిఎఎన్.రాజు అధ్యక్షతన శనివారం మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కోరాడ రాజబాబు హాజరై మాట్లాడారు. ఇప్పటి నుంచే ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేస్తే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపిదే అధికారం అన్నారు. అధికార వైసిపి బోగస్ ఓట్లను చేర్పించి, రాజకీయ లబ్ది పొందాలన్న ప్రయత్నాన్ని క్షేత్ర స్థాయిలోనే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు సరగడ అప్పారావు, పతివాడ రాంబాబు, సంకురుభుక్త ప్రకాష్, తమ్మిన వెంకటరమణ పాత్రుడు, శివాజీ, పొట్నూరు రాము తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : ఇటీవల తెలుగుదేశం పార్టీ ప్రకటించిన టిడిపి మేనిఫెస్టోపై 12వ వార్డు టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యాన పెదగదిలి, ఈశ్వరి దేవీనగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షులు గాడి సత్యం, ఒమ్మి పోలారావు, గణేష్, జగదీష్, నూకరాజు, సత్యనారాయణ, దువ్వి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -తగరపువలస : తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 18వ తేదీన తలపెట్టిన చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు గిడుతూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి టి.అప్పారావు చేనేత కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. చేనేత వస్త్రాలకు గిట్టు బాటు ధర కల్పించాలని, జగనన్న నేతన్న నేస్తం అందరికీ వర్తించేలా నిబంధనలు సడలించాలని, 50 ఏళ్ళు నిండిన చేనేత కార్మికులకు పింఛను మంజూరు చేయాలని, చేనేత కార్మికులను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళనా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.


ప్రతిభ చూపిన విద్యార్థులతో కలెక్టర్ మల్లికార్జున తదితరులు

విద్యలో కేరళ స్థాయికి చేరాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దేశంలో అన్ని రాష్ట్రాల కంటే విద్యలో ముందున్న కేరళ వలే ఆంధ్రప్రదేశ్ కూడా ఆ రంగంలో ముందు వరుసలో ఉండాలని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 'జగనన్న ఆణిముత్యాలు' పేరుతో సత్కార కార్యక్రమాన్ని శనివారం పాత నగరంలోని మేరీ పాఠశాలలో నిర్వహించారు. జిల్లా స్థాయిలో 600కు 570కి పైగా మార్కులు సాధించిన పదో తరగతి విద్యార్థులు 63 మందిని ఆణిముత్యాలు కార్యక్రమంలో సత్కరించి సర్టిఫికెట్లు, ప్రైజ్ మనీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది రాష్ట్ర స్థాయిలో విశాఖ జిల్లా పదో తరగతి ఫలితాలకు సంబంధించి ఏడో స్థానంలో ఉండగా, ఈసారి మూడో స్థానానికి చేరిందని, అందుకు కృషి చేసిన విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ దిశాన్ని ఆధారంగా తీసుకొని, రామాలయాల విద్యాసంస్థల్లో చేరితే వారికి ఉచితంగా విద్య అందిస్తామన్నారు. కార్యక్రమంలో జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మత్స్యకార కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కోల గురువులు, నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నిర్ణయంలో మార్పు లేదు

- స్పష్టం చేసిన జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మున్సిపల్ కార్మికుల డిమాండ్లను నెరవేర్చకుంటే ఈ నెల 19 నుంచి జరగబోయే సమ్మెలో ఎటువంటి మార్పు ఉండబోదని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి యు.రాజు స్పష్టం చేశారు. శనివారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కోవిడ్ తరువాత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని యూనియన్‌కూ, అధికారులకూ మధ్య జరిగిన లిఖితపూర్వక ఒప్పందాలను జివిఎంసి ఉన్నతాధికారులు వాయిదాలు వేసుకుంటూ రావడం సరికాదన్నారు. జివిఎంసి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. వారసత్వ పోస్టులను కార్మికుల బిడ్డలకే ఇవ్వాలని, టర్న్ కాక్, ఎలక్ట్రికల్, ఫిట్టర్ హెల్పర్లు, ఇంజినీరింగ్ కార్మికులు, క్లాప్ డ్రైవర్లకు సెమీ స్కిల్డ్ వేతనం రూ.18,500 చెల్లించాలని అన్నారు. ప్రమాదకర వాయువులు పీలుస్తున్నటువంటి చెత్త తరలించే డ్రైవర్లు, మలేరియా, వెటర్నరీ కార్మికులు, యుజిడి కార్మికులకు హెల్త్ అలవెన్స్ చెల్లించాలన్నారు.

ఈ నెల 19 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఇచ్చిన సమ్మె నోటీస్ డిమాండ్లపై గత మూడు రోజులుగా యూనియన్ నాయకులతో అధికారులు చర్చలు జరిపారన్నారు. సిబ్బంది పెంపుదల, అదనంగా డ్రైవర్లను తీసుకోవడం, క్లాప్ డ్రైవర్ జీతాల సమస్య కో - ఆపరేటివ్ సొసైటీ రికవరీ, ప్రభుత్వ పథకాల అమలు, ఇతర ఇంజినీరింగ్ కార్మికుల డిమాండ్లపై మరింత స్పష్టత రావాలని డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్లపై నెరవేర్చేలా అధికారులు, ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. సమ్మె డిమాండ్లపై పూర్తిగా ఒప్పందం జరిగేవరకూ అధికారులు, సంఘం [illegible] ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు టి.నూకరాజు, నాయకులు గొలగాని అప్పారావు, జెఆర్.నాయుడు, శంకర్ రెడ్డి, వెంకటరావు, ఇ.ఆదినారాయణ, శ్రీను పాల్గొన్నారు.

మన్యంలో భారీ వర్షం..

ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం

ఎండ తీవ్రత నుంచి ఊరట చెందిన జనం


పాడేరు ఆర్‌టిసి కాంప్లెక్స్ రోడ్డులో కురుస్తున్న వర్షం

ప్రజాశక్తి-పాడేరు టౌన్: వరుణుడు కరుణించాడు. పట్టణం చల్లబడింది. ఎండలతో ఉడికిపోతున్న పట్టణ ప్రజలకు శనివారం కాసింత ఉపశమనం కలిగింది. 4 గంటల తర్వాత ఉరుములు, మెరుపులతో మొదలైన వర్షం సుమారుగా అరగంట సేపు కురిసింది. గత కొన్ని రోజులుగా ఎండ తీవ్రత వడగాల్పులతో అల్లాడిపోతున్న ప్రజలు కురిసిన వర్షంతో ఊరట చెందారు. పాడేరులో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఎండ తీవ్రత నెలకొంది. తరువాత ఒకసారిగా వాతావరణం మారి ఆకాశం మేఘావృతమై కాసేపు చల్లబడి వర్షం మొదలైంది. ఈదురుగాలులు వీస్తూ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. సుమారు గంటకు పైగా ఏకధాటిగా కురిసిన వర్షానికి పాడేరు పట్టణం తడిచి ముద్దయింది. వర్షం కురవడంతో జన జీవనానికి అంతరాయం ఏర్పడింది. వర్షానికి పట్టణంలోని రోడ్లు, వీధుల్లో వర్షపు నీరు ప్రవహించింది. చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణాలు సాగించారు. వర్షం కురవడంతో గత కొన్ని రోజులుగా ఎండ దాటికి అల్లాడిపోతున్న ప్రజలు ఉపశమనం పొందారు.

దుంబ్రిగుడ:మండలంలో శనివారం సాయంత్రం ఈదురు గాలులు, పిడుగు శబ్దాలకు కూడిన భారీ వర్షం కురిసింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది జూన్ నెలలో సైతం ఎండల తీవ్రత అధికంగా ఉంది. దీంతో ఎండల తీవ్రతకు తట్టుకోలేక మండల గిరిజనులు వాగులు, చెట్టు నీడన ఆశ్రయించి సేద తీర్చుకుంటున్నారు. మైదాన ప్రాంతంలో మాదిరిగా ఏజెన్సీ ప్రాంతంలో కూడా ఈ ఏడాది ఎండలు తీవ్రత అధికంగా ఉండడంతో గిరిజనులు ఉక్కిరి, బిక్కిరి అవుతున్నారు. శనివారం కురిసిన వర్షంతో వాతావరణం కొంత చల్లబడడంతో మండల గిరిజనులకు ఎండల తీవ్రత నుంచి కొంత ఉపశమనం కలిగింది.

అనంతగిరి:మండలంలోని గత కొన్ని రోజులుగా మండుతున్న ఎండలు, ఉక్కుపోతతో ప్రజలు అల్లాడుతున్నారు. ఈ నేపద్యంలో ఆకాశంలో ఒక్కసారి మార్పులు చెంది భారీ ఉరుములు, మెరుపులతో కూడిన కుండ పోత వాన కురిసింది. దీంతో స్థానిక ప్రజలు ఉపశమనం పొందారు.


అనంతగిరిలో కురుస్తున్న వర్షం

సమ్మెకు పారిశుధ్య కార్మికులు సిద్ధం

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ పరిధిలో ఉన్న పారిశుధ్య కార్మికులు ఈ నెల 19వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు సరిపడా పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం నియమించాలని, కౌన్సిల్ తీర్మానం ప్రకారం కార్మికుల వారసత్వ పోస్టులను సంబంధిత కార్మిక కుటుంబంలోని వారికే ఇవ్వాలని, పని భారం తగ్గించాలని తదితర డిమాండ్లపై సమ్మెలోకి వెళ్తున్నారు.

భీమిలిలో పరిధి ఎక్కువ... కార్మికులు తక్కువ...

జివిఎంసి ఒకటో జోన్ పరిధి 4 వార్డుల్లో ప్రస్తుత జనాభా 86,519 మంది ఉన్నారు. 58.14 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ఉంది. 52 మురికి వాడలు ఉన్నాయి. ఇంత విస్తీర్ణం, అధిక జనాభా ఉన్నా పర్మినెంట్ పారిశుధ్య కార్మికులు కేవలం 26 మంది మాత్రమే ఉన్నారు. ఇందులో ముగ్గురు మేస్త్రిలు ఉన్నారు. 130 మంది పారిశుధ్య కార్మికులు అవుట్ సోర్సింగ్ పద్ధతిన పని చేస్తున్నారు. తక్కువ మంది కార్మికులతో, ఎక్కువ పని చేయిస్తుండడంతో వీరిపై పని భారం పడుతోంది.

రోజు వారీ 30 టన్నుల చెత్త సేకరణ..

భీమిలి జోన్‌లో ఒక్కో క్లాప్ వాహనం ద్వారా తడి, పొడి, ప్రమాద కర చెత్తను రోజుకు1000 నుంచి 1420 కిలోలను పారిశుధ్య కార్మికులు సేకరిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన రోడ్లతో పాటు మురికి వాడలు, వీధుల్లో ఉన్న రోడ్లు, కాల్వలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశుధ్య కార్మికుల సమ్మెకు సిఐటియు మద్దతుగా నిలిచింది. ప్రజలు కూడా సమ్మెకు మద్దతునీయాలని సిఐటియు నాయకులు కోరుతున్నారు.

జెడ్సీకి సమ్మె నోటీసు

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) భీమిలి జోన్ నాయకులు శనివారం జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాముకు అతని కార్యాలయంలో కలిసి నోటీసు అందజేశారు. యూనియన్ నాయకులతో పాటు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనిచేసిన పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం ఏ మాత్రమూ పట్టించుకోలేదని సమ్మె నోటీసులో పేర్కొన్నారు. కరోనా సమయంలో 18 మంది కార్మికులు విధుల్లో ఉంటూ మృతి చెందారని, సిఎం జగన్మోహన్‌రెడ్డి ఒక్కో కుటుంబానికి ఇస్తామని హామీ ఇచ్చిన రూ 4లక్షలు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇస్తామని హామీ ఇచ్చిన రూ.50 లక్షల్లో రూపాయి సాయం కూడా అందలేదన్నారు. పారిశుధ్యం పేరు చెప్పి ప్రజల నుంచి చెత్త పన్ను నెలకు రూ.5 కోట్లు వసూలు చేస్తున్నారని వివరించారు. దాదాపు 30 ఏళ్లుగా సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా సర్వీస్ బెనిఫిట్స్ చెల్లించలేదని పేర్కొన్నారు. తప్పని సరి పరిస్థితుల్లో సమ్మెకు వెళ్తున్నట్లు తెలిపారు. సమ్మె నోటీసు అందజేసిన వారిలో యూనియన్ జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్.మూర్తి, నాయకులు ఉన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలపై పోరాటం

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.లోకనాథం

ప్రజాశక్తి - అనకాపల్లి : ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.లోకనాథం అన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలపై శనివారం సిఐటియు అనకాపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో సదస్సు జరిగింది. దీనికి సిఐటియు మండల ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కె.లోకనాథం ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల అమలుపై అన్ని రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చిందన్నారు. ఈ క్రమంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎపిలో ఆగమేఘాల మీద విద్యుత్ సంస్కరణలు అమలు చేసిందని, దీని వల్ల రాష్ట్ర ప్రజలపై వేల కోట్ల రూపాయలు విద్యుత్ భారాలు పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు రోజురోజుకూ ఉపాధి కరువై ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అడుగులకు మడుగులొత్తుతున్న జగన్మోహన్ రెడ్డి కరెంటు ఛార్జీల భారం ప్రజల మీద వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్తు రంగంలో అదానీ కంపెనీకి అనుకూలంగా కరెంటు రేట్లు విపరీతంగా పెంచి స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టు అప్పగించారని తెలిపారు. దీని వల్ల భారీగా కరెంటు ఛార్జీలు పెరిగాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో సామాన్య ప్రజానీకం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇంటి యజమానులు వినియోగించిన కరెంట్ బిల్లులుకు అదనంగా అనేక రకాలైన ఛార్జీలు మోపుతున్నారన్నారు. వినియోగదారుల నుంచి విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ప్రతి ఏడాదీ పెంచుతున్న ఛార్జీలకు అదనంగా ఇంకొన్ని ఛార్జీలు కలిపి దొడ్డిదారిన బిల్లులలో వేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు విద్యుత్ సంస్థలకు లబ్ధి చేకూర్చే విధంగా ఒప్పందాలు చేసుకుంటున్నాయని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ భారాలపై రాష్ట్ర వ్యాప్త పోరాటానికి అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు రుత్తల శంకరరావు మాట్లాడుతూ ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గోరుచుట్టుపై రోకలి పోటులా విద్యుత్ ఛార్జీలు కూడా వారిపై పడ్డాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ, భీశెట్టి అప్పారావు, కాపుశెట్టి అప్పారావు, సురేష్, నరసింగరావు,తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లోకనాథం

భానుడి భగభగతో జనం బెంబేలు

ప్రజాశక్తి -సీలేరు: జీకే వీధి మండలం సీలేరులో భానుడు తన ప్రతాపాన్ని శనివారం చూపించాడు. ఈ నేపథ్యంలోనే 42 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయింది. ప్రజలు ఉష్ణోగ్రతను తాల బెంబేలెత్తిపోయారు. మునుపు ఎన్నడూ లేని విధంగా ఉష్ణోగ్రత నమోదు కావడంతో రోడ్లపై జనసంచారం నిర్మానుషంగా మారింది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు సాహసించలేదు. మే నెల లో ఉండవలసిన ఉష్ణోగ్రత జూన్ నెలలో తీవ్రంగా ఉండడంతో ప్రజలు భయాందోళన గురవుతున్నారు. ప్రతి ఏడాది జూన్ మొదటి వారంలోనే రుతుపవనాలు ప్రవేశించి వర్షాలు విస్తీరంగా కురిసే అటువంటిది ఏడాది రుతుపవనాలు ఆలస్యంగా రావడంతో పాటు వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకోవడంతో ఉష్ణోగ్రత రోజుకి అధికమై శనివారం నాటికి మరింత తీవ్రతరమైంది. ఇదేవిధంగా ఉష్ణోగ్రత కొనసాగితే పలువురుకు మత్యువాత తప్పదని పరస్పరము చర్చించుకుంటున్నారు. సాయంత్రం 6 గంటల వరకు ప్రజలు మార్కెట్ సెంటర్ కు వచ్చేందుకు సుముఖం వ్యక్తం చేయడం లేదు. ఏది ఏమైనా రానున్న రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలు ఉన్నాయని పలువురు భయాందోళన గురవుతున్నారు.


నిర్మానుష్యంగా ఉన్న సీలేరు రోడ్డు

నిలిచిన విద్యుత్ సరఫరాతో అల్లాడిన ప్రజలు

ఎపి జెన్కో జల విద్యుత్ కేంద్రానికి ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పించేందుకు విద్యుత్ స్తంబాలపై నుంచి ఒఎఫ్‌సి కేబుల్ సుమారు మూడు కిలోమీటర్లు వేసేందుకు జెన్కో అధికారులు ఉదయం 9 గంటలకు సీలేరులో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా పునద్ధరించలేదు. ఒక పక్క ఎండలు, మరోపక్క విద్యుత్ సరఫరా నిలిపేయడంతో ప్రజలు ఇళ్లల్లో ఉండలేక, బయటకు రాలేక ఉక్కిరిబిక్కిరైపోయారు. దీనిపై జెన్కో ఎఇ కిరణ్ కుమార్‌ను వివరణ కోరగా, స్థానిక జలు విద్యుత కేంద్రానికి ఇంటర్నెట్ సౌకర్యంలో సాంకేతికపరమైన సమస్యలు తలెత్తాయని, దీంతో ఇంటర్నెట్ సౌకర్యం కల్పనకు స్తంభాలపై నుంచి ఒఎఫ్‌సి కేబుల్ వేయాల్సి వచ్చిందన్నారు. దీంతో తప్పని సరి పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాను నిలిపేశామన్నారు. ఇంటర్నెట్ పనిచేయకుంటే, ముమ్ముందు అనేక సమస్యలు ఉత్పన్నమయ్యే పరిస్థితి ఉందన్నారు.

నేరాలు ఘోరాలు

లారీ, బైక్ ఢీ : ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -అనంతగిరి:మండలంలోని అరకు ప్రధాన రహదారి చిలకలగెడ్డ గ్రామం వద్ద శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న లారీని బైక్ ఢీకొంది. బైకుపై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితుడు గుమ్మకోట పంచాయతీ ప్రాంతానికి చెందిన లక్ష్మణరావుగా తెలిసింది. స్థానికులు ప్రథమ చికిత్స నిమిత్తం విజయనగరం జిల్లా ఎస్ కోట ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

ప్రజాశక్తి- చోడవరం: మండలంలో జన్న వరం గ్రామంలో నేమాల సూరిబాబు(50) అనే రైతు తన పొలంలో విద్యుత్తు వ్యవసాయ పంపుసెట్ ఆన్ చేస్తుండగా విద్యుత్తుషాక్‌కు గురై గురై శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. శనివారం మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత పొలానికి నీరు వదలడానికి మోటారును ఆన్ చేసిన సూరిబాబు, స్టార్టర్ స్విచ్‌ను తాకగానే షాక్‌కు గురికావడంతో మృత్యువాత పడ్డాడు. మృతునికి భార్య, కుమారుడు కుమార్తె ఉన్నారు.

కొయ్యపేటలో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని నేరెళ్ల వలస పంచాయతీ పరిధి కొయ్యపేట గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక సమస్యలనడిగి తెలుసుకున్నారు. విద్యుత్ కోత, తాగునీటి సమస్య, మురుగు కాలువల దుర్వాసన, వీధిలైట్లు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. ఈ సమస్యలపై ఆయన స్పందించి అధికారులతో చర్చించారు. నెల రోజుల్లో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అసంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయాన్ని పూర్తిచేయాలని స్థానిక సర్పంచులను ఆదేశించారు. దీనిపై సర్పంచ్ వెంకటరావు స్పందిస్తూ కోర్టు వివాదంలో సమస్య ఉందని, పరిష్కారమైతే పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు గిరిబాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ కోరాడు లక్ష్మణ, సన్యాసినాయుడు, సూరిబాబు, పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-సింహాచలం : అందరి సహకారంతో గిరిప్రదక్షిణ ఉత్సవాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేద్దామని సింహాచల దేవస్థానం ఇన్‌ఛార్జి ఈవో డి.భ్రమరాంబ పేర్కొన్నారు. శనివారం పరిపాలన భవన కార్యాలయంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గిరిప్రదక్షిణ ఏర్పాట్లును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు వివరించారు. పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పూర్తిస్థాయిలో భాగస్వామ్యం అవుతామని ప్రకటించారు. పులిహోర, పొంగలి, దద్దోజనం, పాలు, మందులు, పండ్లు బిస్కెట్లు, మజ్జిగ, నీరు, అన్న ప్రసాదాలు ఏర్పాటుచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, దేవస్థానం నిర్దేశించిన ప్రాంతాల్లో ఏర్పాటుచేసి సహకారం అందించాలని కోరారు. కాలినడకన సింహగిరికి చేరిన భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, ఎం.రాజేశ్వరి, శ్రీదేవివర్మ, డి.రామలక్ష్మి, ఇఇ శ్రీనివాసరాజు, ఇఇ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల ఆలయాభివృద్ధికి రూ.కోటి కేటాయించండి

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచలం దేవస్థానం ఉపాలయాలైన పైడితల్లమ్మ, బంగారమ్మ దేవాలయాల అభివృద్ధికి రూ.కోటి కేటాయించాలని ఇన్‌ఛార్జి ఇఒ డి.భ్రమరాంబకు శనివారం ధర్మకర్తల మండలి సభ్యులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఇటీవల పైడితల్లమ్మ పండగ ముందు జరిగిన గ్రామ సభలో తీర్మానం చేశామని, త్వరలో జరిగే ధర్మకర్తల మండలి సమావేశంలో ఈ తీర్మానం ప్రవేశపెట్టి నిధులు మంజూరు చేసి సహకరించాలని కోరారు. ఈ ఆలయానికి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ప్రధానంగా పైడితల్లి అమ్మవారిని దర్శించినదే అప్పన్న దర్శనానికి వెళ్లరని గుర్తు చేశారు. బంగారమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి ఇప్పటికే ప్రతిపాదనలు చేసినట్లు శ్రీనుబాబు గుర్తు చేశారు. మంగళవారం భక్తులు భారీగా తరలివస్తారని, మరుగుదొడ్డి నిర్మించాలని సూచించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి- చింతూరు : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023- 24 విద్యాసంవత్సరానికి వివిధ గ్రూపులలో అడ్మిషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియెట్, తత్సమాన విద్యార్హత కలిగిన అభ్యర్థులు డిగ్రీలో ప్రవేశానికి అర్హులన్నారు. జూన్ 19 నుండి 24 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొని, ఈనెల 26 నుండి 30 వరకు వెబ్ ఆప్షన్స్ ఎంపిక చేసుకోవాలన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం అప్లికేషన్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కొరకు కళాశాలలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసామన్నారు. 2023-24 నుండి మారిన నూతన విధ్యావిధానంలో కళాశాలలో సింగిల్ మేజర్ సబ్జెక్ట్స్‌గా బిఎ ఎకనామిక్స్, బిఎ పొలిటికల్ సైన్స్, బికాం జనరల్(కంప్యూటర్ అప్లికేషన్స్)లలో 60సీట్లు చొప్పున, బిఎస్‌సి కెమిస్ట్రీ, బిఎస్‌సి కంప్యూటర్ సైన్స్, బిఎస్ సి జువాలజీలో నలభై సీట్లు చొప్పున అందుబాటులో ఉంటాయన్నారు. కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపకులతోపాటు .విశాలమైన తరగతులు , అధునాతన కంప్యూటర్ ల్యాబ్, సురక్షిత మంచినీటికి ఆర్‌వో ప్లాంట్ ఇతరత్రా సౌకర్యాలతోపాటు ప్రభుత్వం అందిస్తున్న విద్యాదీవెన, వసతి దీవెన సౌకర్యాలు ఉన్నాయన్నారు. డిగ్రీతోపాటు ఉద్యోగం సాధించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. విద్యార్థులలో సామాజిక సేవాభావం పెంపొందించేందుకు జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) కలదన్నారు. కళాశాలలో చేరదలుచుకున్న విద్యార్థులు ఒరిజినల్ ఇంటర్మీడియట్ మార్క్స్ మెమో, ఎస్ఎస్‌సి మార్క్స్ మెమో, ఇంటర్మీడియట్ టీసీ, స్టడీ,కాండక్ట్ సర్టిఫికెట్, కేస్ట్ సర్టిఫికెట్, ఆదాయ సర్టిఫికెట్, విద్యార్థి ఆధార్, తల్లిదండ్రుల ఆధార్, రేషన్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, మనుగడలో ఉన్న మొబైల్ ఫోను తీసుకొని కళాశాలకు వచ్చి లేదా మీ దగ్గరిలో ఉన్న నెట్ సెంటర్స్‌లో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్స్ లో చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయా గ్రూపులకు నమోదు చేసుకోవాలన్నారు ఆదికవి నన్నయ యూనివర్సిటీ అందిస్తున్న సుమారు 50 మైనర్ సబ్జెక్ట్స్‌లో ఏదయినా ఒక సబ్జెక్ట్ సెలెక్ట్ చేసుకొని సీటు పొందగలరని సూచించారు..వివరాలకు ఫోన్ నెంబర్లు 9949229236, 9951237879, 9848435569 సంప్రదించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రాజవొమ్మంగి: మండలంలోని చెరుకుంపాలెం సమీపంలో ఈనెల13న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మేలేటి దుర్గ (23) కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు జడ్డంగి ఎస్ఐ షరీఫ్ తెలిపారు. ఈనెల 13న చెరుకుంపాలెం సమీపంలో ట్రాక్టర్ బైకు ఎదురెదురుగా ఢీకొన్న నేపథ్యంలో దుర్గ తీవ్రంగా గాయపడగా, తొలిత జడ్డంగి పిహెచ్‌సికి తరలించగా వైద్యసిబ్బంది ప్రథమ చికిత్స నిర్వహించి, తర్వాత మెరుగైన వైద్యం కోసం కాకినాడ ఆసుపత్రికి తరలించారు, దుర్గ అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు,పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాల్తేర్ డివిజన్‌లో రైళ్ల రద్దు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వాల్తేర్ డివిజన్‌లో ఆధునికీకరణ పనుల కారణంగా జూన్ 18న 07469 విజయనగరం - విశాఖపట్నం ప్యాసింజర్, 07470 విశాఖపట్నం - పలాస ప్యాసింజర్, 07471 పలాస - విశాఖపట్నం ప్యాసింజర్, 07468 విజయనగరం - విశాఖపట్నం ప్యాసింజర్ రైళ్లను, జూన్ 19న 07469 విజయనగరం - విశాఖపట్నం ప్యాసింజర్, 07470 విశాఖపట్నం - పలాస ప్యాసింజర్, 07471 పలాస - విశాఖపట్నం ప్యాసింజర్, 07467 విశాఖపట్నం - రాజమండ్రి ప్యాసింజర్ రైళ్ళను రద్దు చేసినట్టు రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

షైన్ 100 మోటార్ సైకిల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రముఖ మోటారు కంపెనీ హోండా నూతనంగా తయారుచేసిన షైన్100 సిసి మోటార్ సైకిల్‌ను విశాఖలో టూ వీలర్స్ అధీకృత డీలర్ శ్రీ విష్ణుప్రియ మోటార్స్‌లో శనివారం విడుదల చేశారు. ఇసుకతోట శ్రీ విష్ణు ప్రియ మోటార్ మెయిన్ హోండా షోరూమ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కంపెనీ అధికారులు, కస్టమర్లు, ఆహ్వానితుల సమక్షంలో షైన్ 100 సిసి మోటార్ సైకిల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షోరూం అధినేత నాగుల బండి రంగా మాట్లాడుతూ అత్యంత ప్రజాదరణ పొందిన షైన్ 125 సిసి జైత్రయాత్రకు గుర్తింపుగా అతి సామాన్య వినియోగదారుడికి అందుబాటులో ఈ వాహనాన్ని అత్యంత తక్కువ ఎక్స్ షోరూమ్ ధర రూ.66,300తో, అధునాతన ఫీచర్లతో అందించడం ఆనందంగా ఉందన్నారు. ఇదే కార్యక్రమంలో యూనికాన్ 160 సిసి ఒబిడి టు, పది సంవత్సరాల హోండా ఎక్స్టెండెడ్ వారంటీ ప్లస్‌ను కూడా ఆవిష్కరించారు. డీలర్ షిప్ జనరల్ మేనేజర్ వి.నారాయణ సర్వీస్ మేనేజర్ గోవింద్, హోండా అధికారులు శరత్ ఉండే పాల్గొన్నారు.